అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 12 సెప్టెంబర్ 2023 పేజీలు : 04

# జగనన్నకు చెబుదాం..స్పందన గ్రీవెన్స్ అర్జీలపై దృష్టి సారించాలి : జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీలు పరిష్కరిచేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి సంబంధిత సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో నిర్వహించిన జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తో పాటు ప్రజల నుండి అర్జీలు స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఓ గాయత్రిదేవి, డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజల నుండి 178 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి స్వీకరించిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపించాలని, అర్జీదారులతో మాట్లాడి సంతృప్తి చెందేలా పరిష్కారం చూపించాలని ఆదేశించారు. పెండింగ్ వున్న అర్జీలను ఆలస్యం చేయకుండా పరిష్కరించేందుకు ఆయా శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రీవెన్స్ రీఓపెన్ కాకుండా చూసుకోవాలని, 24, 48 గంటల్లో బియాండ్ ఎస్ఎల్ఎలోకి వెళ్లే వాటిని వెంటనే పరిష్కరించాలన్నారు. మండల స్థాయిలో నిర్వహించే జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి సంబంధించి ఆయా శాఖల అధికారులకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జగనన్నకు చెబుదాం, స్పందన గ్రీవెన్స్ ఎలా పరిష్కరించాలి, ఎండార్స్‌మెంట్ ఏవిధంగా ఇవ్వాలి, తదితర అంశాలపై సోమ, మంగళ వారాల్లో డివిజన్ వారిగా శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, పిఆర్ ఎస్ఇ భాగ్యరాజ్, ఆర్‌అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ సురేంద్ర, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఇషాన్‌బాష, సోషల్ వెల్ఫేర్ జెడి మధుసూదన్‌రావు, ఎల్‌డిఎం సత్యరాజ్, డిపిఓ ప్రభాకర్‌రావు, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ నాగరాజ్, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, సర్వే ఆఫ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడి రూప్లానాయక్, వికలాంగుల సంక్షేమశాఖ ఎడి రసూల్, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, హార్టికల్చర్ డిడి రఘునాథరెడ్డి, ఎపిఎంఐపి పిడి ఫిరోజ్‌ఖాన్, డిటిడబ్ల్యుఓ అన్నాదొర, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ ఎం.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

# బంద్ ప్రశాంతం.. పాక్షికం





అనంతపురం, గార్లదిన్నె వద్ద జాతీయ రహదారిపై నిరసలు తెలియజేస్తున్న టీడీపీ నేతలు

- యదావిధిగా తిరిగిన ఆర్టిసి బస్సులు
- పనిచేసిన ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు
- ముందస్తుగా టీడీపీ నేతల హౌస్ అరెస్టులు
- క్లాక్ టవర్ వద్ద బస్సు అద్దాలపై రాళ్లు
- ఆర్టిసి బస్టాండ్ వద్ద టిడిపి మహిళా నాయకుల రాస్తారోకోలు
- శాంతి భద్రతలను పర్యవేక్షించిన డిఐజి అమ్మిరెడ్డి

**అనంతపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడును అరెస్టు చేసి జైలుకు పంపడాన్ని నిరసిస్తూ.. టీడీపీ రాష్ట్రశాఖ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో బంద్ ప్రశాంతం.. పాక్షికంగా జరిగింది. ముందస్తుగా తేదేపా జిల్లా నాయకులు నియోజకవర్గ నాయకులను పోలీసులు హౌస్ అరెస్టులు చేసి ఉక్కుపాదం మోపడంతో టీడీపీ కార్యకర్తలు పెద్దగా బయటికి రాలేదు. ఓ మోస్తారుగానే నిరసన కార్యక్రమాలు జరిగాయి. జనజీవనానికి ఇబ్బంది లేకుండా ఆర్టిసి బస్సులు యదావిధిగా నడిచాయి. ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకులు, ఇతర వాణిజ్య సముదాయాలు యదావిధిగా పని చేశాయి. జిల్లా బంద్ పలుపు నేపథ్యంలో ఉదయం పూట వాణిజ్య సముదాయాలను స్వచ్ఛందంగా మూసివేసినా ఆదోళన కారులు ఎవరూ రాకపోవడంతో పలు చోట్ల వాణిజ్య సముదాయాలు తెరుచుకున్నాయి. కళ్యాణదుర్గం, ధర్మవరం, కదిరి, గుత్తి, గార్లదిన్నె, అనంతపురం, పుట్టపర్తి, పెనుకొండ లాంటి ప్రాంతాల్లో టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ధర్మవరంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్, ఇతర నాయకులను బంద్ పర్యవేక్షించేందుకు బయటకు రాగా పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతపురం అర్బన్ టిడిపి ఇన్‌చార్జ్, మడకశిర టిడిపినేత గుండుమల తిప్పేస్వామి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి, కదిరిటిడిపి ఇన్‌చార్జ్‌కందికుంట వెంకటప్రసాద్, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ తదితరులను హౌస్ అరెస్టులు చేశారు. గుంతకల్లు టీడీపీ సీనియర్ నాయకుడు పెరుమాళ్ల జీవానందరెడ్డి, అనంతపురం నుంచి నిరసన కార్యక్రమాలకు బయల్దేరగా పోలీసులు అరెస్టు చేసి అనంతపురం స్టేషన్‌కు తరలించారు. అనంతపురం మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ ఆదినారాయణ, అనంతపురం అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్ మురళీ తదితరులు జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమాలు చేస్తుండగా పోలీసులు అరెస్టులు చేసి స్టేషన్‌కు తరలించారు. గార్లదిన్నె దగ్గర శింగనమల టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటి మడుగు కేశవరెడ్డి, బుక్కరాయ సముద్రం మాజీ జడ్పిటిసి రామలింగారెడ్డి తదితరులు రోడ్లపై నిరసన కార్యక్రమాలు నిర్వహించగా పోలీసులు అరసెక్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ విధంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో పోలీస్ యంత్రాంగం 144 సెక్షన్ విధించి టిడిపి నేతలను ఎక్కడికక్కడ కట్టడి చేయడంతో బంద్‌ప్రభావం పాక్షికంగా, ప్రశాంతంగా ముగిసింది. ఈ నేపథ్యంలో మంగళవారం మధ్యాహ్నం ఉమ్మడి అనంతపురం జిల్లాలోని టీడీపీ నేతలు ద్విసభ్య కమిటీ సభ్యులు అనంతపురంలోని టిడిపి కార్యాలయంలో సమావేశమై భవిష్యత్తు కార్యక్రమాల గురించి చర్చించనున్నారు.

బంద్ ప్రభావం నిల్.. : డిఐజి అమ్మిరెడ్డి 4

# నారా చంద్రబాబునాయుడు విడుదలయ్యే వరకు ఉద్యమాలు ఆపే ప్రసక్తే లేదు

- అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరు.. - టిడిపి సీనియర్ నేత పిజెఆర్






నిరసన తెలియజేస్తున్న టీడీపీ సీనియర్ నేత పిజెఆర్, టీడీపీ నేతలు, పెరుమాళ్ల జీవానందరెడ్డిని అరెస్టు చేస్తున్న పోలీసులు

**అనంతపురం, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై పసుపుదళం చేస్తున్న ఉద్యమాలను అక్రమ అరెస్టులతో ఆపలేరని గుంతకల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. అనంతపురం పట్టణంలోని జీవానందరెడ్డి స్వగృహం వద్ద మూడవ టౌన్ పోలీస్ అధికారులు పెరుమాళ్ల జీవానందరెడ్డిని సోమవారం అరెస్టు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు స్టేషన్లలోనే నిర్బంధించిన పోలీసులు, జీవానందరెడ్డి మాట్లాడుతూ.. అరెస్టులతో మా ఉద్యమాన్ని ఆపలేరని కడిగిన ఆణిముత్యం నారా చంద్రబాబునాయుడు అని త్వరలోనే సైకో సీఎం జగన్‌కి బుద్ధి చెప్తామన్నారు. మా అధినేత నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు రిమాండ్‌పై తెలుగు తమ్ముళ్లు రాజ్యాంగం హక్కుప్రకారం నిరసనలు చేస్తుంటే, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కే విధంగా ప్రజా ప్రతినిధుల మాటలు విని పోలీసు వారు అక్రమ అరెస్టులు చేసి పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించడం ఏంటన్నారు. పసుపు సైన్యం కదిలితే స్టేషన్లు కూడా పట్టవన్నారు. మా అధినేత బాబుని విడుదల చేసే వరకు ఉద్యమాలు ఆపే ప్రసక్తే లేదన్నారు. నారా చంద్రబాబునాయుడు అభివృద్ధి వైపు అడుగులు వేశారన్నారు. రాష్ట్ర అభివృద్ధిని మరిచిన జగన్ మాత్రం తెదేపా నాయకులపై అక్రమ అరెస్టులు చేసే పనిలోనే ఉన్నారన్నారు. పగతో చేసిన జగన్‌రెడ్డికి పతనం ఎప్పుడో మొదలైంది అన్నారు. పోలీస్‌స్టేషన్‌లో సిపిఐ, సిపిఎం, జనసేన పార్టీ నాయకులు సంఘీభావం తెలపడానికి వస్తే వారిని కూడా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లోనే నిర్బంధించారన్నారు. ఈ కార్యక్రమంలోసిపిఎం నాయకులు, సిపిఐ నాయకులు జగదీష్, ఆయన బృందం జనసేన పార్టీ నాయకులు పిజెఆర్ సైన్యం పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు, లోకేష్ పరిస్థితిపై పరిటాల సునీత కంటతడి



మీడియాతో మాట్లాడుతున్న పరిటాల సునీత

- పోలీసులు ఆంక్షలు దాటుకుని బంద్‌లో పాల్గొన్న పరిటాల సునీత
- తెల్లవారుజామున 4 గంటలకే హౌస్ అరెస్ట్.. అయినా బయటికి వచ్చి నిరసన
- అరెస్టు చేసి రామగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలింపు
- పోలీస్‌స్టేషన్ వద్దకు భారీగా తరలివచ్చిన టిడిపి జనసేన నాయకులు
- సీఎం జగన్ తీరుపై నిప్పులు జరిగిన పరిటాల సునీత

**రామగిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

పోలీసులు ఎన్ని ఆంక్షలు పెట్టినా, ఎన్ని గృహ నిర్బంధాలు చేసినా రాప్తాడు నియోజకవర్గంలో బంద్‌ను ఆపలేకపోయాయి. పోలీసుల వలయాన్ని దాటుకుని పరిటాల సునీత నిరసన తెలిపి.. ప్రభుత్వం తీరును, ప్రజల్లోకి తీసుకెళ్లారు. తెలుగుదేశం పార్టీ చేపట్టిన రాష్ట్ర బంద్ నేపథ్యంలో సోమవారం తెల్లవారుజామున నాలుగు గంటలకే వెంకటాపురంలోని పరిటాల సునీత ఇంటిని చుట్టుముట్టారు. ఆమెను గృహ నిర్బంధం చేశారు. అయితే పోలీసుల వలయాన్ని దాటుకుని మాజీ మంత్రి పరిటాల సునీత బయటకు వచ్చారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి వెంకటాపురం నుంచి ర్యాలీగా బయల్దేరారు.పోలీసులు చుట్టుముట్టినప్పటికీ ఏ మాత్రం లెక్క చేయకుండా ముందుకు కదిలారు. సునీత ఆందోళన విషయం తెలుసుకున్న శ్రేణులు కూడా పెద్ద ఎత్తున తరలి వచ్చారు. వెంకటాపురం నుంచి నసనకోట వద్దకు రాగానే పోలీసులు అడ్డుకుని అరెస్టు చేసే ప్రయత్నం చేశారు. ఈక్రమంలో టిడిపి నాయకులు తీవ్రంగా ప్రతిఘటించారు. సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ ఆందోళనను కొనసాగించారు. పరిటాల సునీతను అతికష్టం మీద పోలీసులు అరెస్టు చేసి రామగిరి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. లోకేష్‌కు అనుకూలంగా నినాదాలు చేస్తూ టిడిపి శ్రేణులు ఒకింత ఉద్వేగానికి గురయ్యారు. చంద్రబాబు అరెస్టు లోకేస్ పిలుపు వంటి పరిణామాలను తలుచుకుని పరిటాల సునీత కంటతడి పెట్టుకున్నారు. టిడిపి శ్రేణుల ఆందోళన విషయం తెలుసుకున్న జనసేన పార్టీ నాయకులు కూడా టిడిపి బంద్‌కు మద్దతు తెలిపారు. పరిటాల సునీత వద్దకు చేరుకుని తమ సంఘీభావం తెలిపారు. జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే పవన్‌కుమార్ ఆధ్వర్యంలోనిరసన కూడా చేపట్టారు. ఈ సందర్భంగా మిగతా 4లో...

# అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించండి

-జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు



స్పందన అర్జీలను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**శ్రీసత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త ప్రతినిధి:**

స్పందన కార్యక్రమం ద్వారా అందించే అర్జీలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శక విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో జిల్లా కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ టి.ఎస్.చేతన్, డిఆర్ఓ కొండయ్య, ఆర్‌డిఓ భాగ్యరేఖ, గ్రామ, వార్డు సచివాలయ నోడల్ అధికారి శివారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొని జిల్లా నలు మూలల నుండి విచ్చేసిన ప్రజలతో 76 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాటాల్డఉతూ, బియాండ్ ఎస్ఎల్ఏ క్రింద 12 అర్జీలు ఉన్నాయని, రెవెన్యూకు సంబంధించి 7 వినతులు, పంచాయతీరాజ్‌శాఖకు సంబంధించి 9 వినతులు, హౌసింగ్ కార్పొరేషన్ 6, ఎస్‌పిడిసిఎల్ 3, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ 4, గ్రామ/వార్డు సచివాలయాలు 4, ఐసిడిఎస్ 3 వినతులు పెండింగ్‌లో ఉన్నాయని, త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఇంటింటి ఓటర్ల సర్వే, రీ సర్వే, జగనన్న సురక్ష, ఆరోగ్య సురక్షలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి క్షేత్రస్థాయిలో అమలు తీరుపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

**జగనన్నకు చెబుదాం నిరంతరం కొనసాగింపు**

ఈ నెల 13వ తేది నుండి నల్లమాడ ఎంపిడిఓ కార్యాలయం, 15న ఓబులదేవర చెరువు, 20న గోరంట్ల, 22న కొత్తచెరువు, 27న బుక్కపట్నం, 29న పుట్టపర్తి మండలాల ప్రధాన కేంద్రాలలోని మండల ప్రజా పరిషత్ ప్రాంగణాలలో జగనన్నకు చెబుదాం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలియజేశారు. ఆయా కార్యక్రమాలకు అందరూ జిల్లా స్థాయి అధికారులు, తమ శాఖలకు చెందిన మండల స్థాయి అధికారులు, తగు నివేదికలతోతప్పక హాజరై జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదేశించారు. మండలస్థాయి తహశీల్దార్లు, ఎంపిడిఓలు సంయుక్తకంగా కార్యక్రమాలు ఏర్పాటు చేసుకోవాలని, మున్సిపాలిటీ పరిధులలో ఆయా మున్సిపాలిటీల కమీషనర్లు కార్యక్రమాలను ఏర్పాటు చేసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు.

**జగనన్న ఆరోగ్య సురక్షకు....**

జగనన్న ఆరోగ్య సురక్ష పథకం నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆదేశించారు. స్పందన సమావేశం అనంరతం జిల్లా కలెక్టర్ వైద్యఆరోగ్యశాఖ అధికారులతో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి చరిత్రల్లో ఎన్నడూ లేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తిస్తారని, అలాంటి వారికి ఎఎన్ఎంలు, సిహెచ్ఓలో ఇంటింటికి వెళ్ళి అవసరమైన వైద్యపరీక్షలు నిర్వహించడంతో పాటుగ్రామ, వార్డుల్లో వైద్యశిబిరాలు నిర్వహిస్తారన్నారు. ఆరోగ్యసలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటు అవసరమైన వారిని పెద్ద ఆసుపత్రుల్లో చికిత్సకోసం సిఫారు ౖ చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 15 నుండి గ్రామ, వార్డు వాలంటీర్లు ఇంటింటికి వెళ్ళి ఆరోగ్య రక్షణపై అవగాహన కల్పించాలని, 16వ తేదిన విలేజ్ క్లీనిక్‌ల పరిధిలోని గృహాలను ఎఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు సందర్శిస్తారన్నారు.

# సైకో జగన్‌ను బంగాళాఖాతంలో కలిపేయడం ఖాయం



ఆర్టిసి డిపో కార్యాలయంలో కలియ తిరుగుతున్న కందికుంట

- సీఎం జగన్, మంత్రులు కోతుల్లాంటి వారు
- వ్యవస్థలను దుర్వినియోం చేయడంలో జగన్ ప్రావీణ్యుడు
- ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటిస్తున్నారు
- ప్రభుత్వ తీరుపట్ల అసహ్యించుకుంటున్నారు
- వైకాపా మూల్యం చెల్లించుకోక తప్పదు.. అర, గంట మంత్రులకు హెచ్చరికలు జారీ చేస్తున్నాం ఖబడ్దార్
- అరచేతిలో సూర్యోదయాన్ని ఆపలేరు
- రాష్ట్రప్రజల పట్ల అంకిత భావం కలిగిన అత్యున్నత నాయకుడు చంద్రబాబు
- గాండ్ల పెంట పోలీస్ స్టేషన్‌లో నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట

మిగతా 4లో...

**కదిరి, సెప్టెంబర్ 11 ప్రభాతవార్త**

వ్యవస్థలను దుర్వినియోగం చేయడంలో జగన్ ప్రావీణ్యుడని, వచ్చే ఎన్నికల్లో సైకో జగన్‌ను బంగాళా ఖాతంలో కలిపివేయడం ఖాయమని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రిమాండ్‌కు తరలించడం పట్ల రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నియోజకవర్గంలో చేపట్టిన బంద్ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ప్రజలు, వ్యాపారస్తులు, విద్యాసంస్థలు స్వచ్ఛందంగా చంద్రబాబుకు మద్దతు తెలిపారు. సోమవారం కందికుంట వెంకట ప్రసాద్ ఆర్టిసి డిపో పరిసరాలను కలియతిరిగి బంద్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. డిపో కార్యాలయం వద్దకు పోలీసులు చేరుకుని కందికుంట వెంకట ప్రసాద్‌ను అరెస్టు చేసి గాండ్ల పెంట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ శ్రేణులు గాండ్ల పెంట పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. సైకో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రా క్షసత్వ ఆలోచనలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం కందికుంట మీడియాతో మాట్లాడుతూ.. తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని లక్ష కోట్లు సంపాందించిన జగన్ వ్యవస్థలను దుర్వినియోగం చేయడంలో ప్రావీణ్యం పొందారని ఆరోపించారు. చంద్రబాబుకు మద్దతుగా ప్రజలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటిస్తుంటే పోలీసులు వ్యవహరి స్తున్న తీరు సరిగా లేదని విమర్శించారు. బలవంతంగా పోలీసు శాఖ అధికారులు దగ్గరుండి ఆర్టీసి బస్సులు నడిపే విధంగా చేస్తున్నారని ఆరోపించారు. ఆర్టిసి అధికారులకు ఇష్టం

# శ్రీసత్యసాయి జిల్లాలో బంద్ ప్రశాంతం

-ఫలించిన ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి వ్యూహం -యధావిధిగా ప్రభుత్వ కార్యాలయాలు...ఆర్‌టిసి బస్సులు

**పుట్టపర్తి, సెప్టెంబర్ 11, ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అనుబంధ పార్టీలు పిలుపునిచ్చిన సోమవారం నాటి బంద్ ప్రశాంతంగా జరిగింది. చిన్నపాటి సంఘటనలు మినహా చెప్పుకోదగ్గ ఘటనలు ఏవీ చోటు చేసుకోలేదని చెప్పవచ్చు. జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి 30 యాక్ట్ అమలుపై తీసుకున్న చర్యలు ఫలించినట్లు అయ్యింది. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రిమాండ్‌కు తరలింపు నేపథ్యంలో ఆ పార్టీతో పాటు అనుబంధ పార్టీలు ఇచ్చిన బంద్ పిలుపును అంచనా వేసిన ఎస్‌పి ముందస్తు చర్యలు చేపట్టడం జరిగింది. టిడిపి పార్టీ ప్రభావమున్న ప్రాంతాల్లో ముందస్తు భద్రతా చర్యలను పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ బంద్ ప్రశాంతం అయ్యేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. రాష్ట్ర హోంశాఖ డిజిపి, డిఐజి ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంటా పటిష్ట భద్రత ఏర్పాట్లను ఎస్‌పి మాధవ రెడ్డి తీసుకోవడం జరిగింది. పుట్టపర్తి, కొత్తచెరువు, ధర్మవరం, బత్తలపల్లి, ముదిగుబ్బ, కదిరి,హిందూపురం పెనుకొండ తదితర ప్రాంతాల్లో ఎస్‌పి నేరుగా కలియతిరిగి పోలీసు అధికారులను అప్రమత్తం చేశారు. జిల్లాలోని అన్ని ప్రధాన కూడళ్ళు, బస్టాండ్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు జనసంవర్ధం ఉండే ప్రదేశాల్లో పోలీసు పికెటింగ్ పెట్రోలింగ్ ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 30 యాక్ట్ అమల్లో ఉందని, రాజకీయ పార్టీల వారికి ప్రజలకు హెచ్చరికతో కూడిన సమాచారం ఇచ్చారు. నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన చర్యలు తప్పవని హెచ్చరించారు. భారీ ఎత్తున పోలీస్ బలగాలు ఎక్కడికక్కడ మొహరించారు. సోమవారం నాడు ప్రభుత్వ కార్యాలయాలు యధావిధిగా ఫిర్యాదలు కార్యక్రమం నిర్వహించారు. ఆర్‌టిసి రోడ్డు రవాణ వ్యవస్థ యధావిధిగా బస్సులను నడపడం జరిగింది. సాధారణ పౌరులకు ఎక్కడ ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టడం జరిగింది. కొందరు స్వచ్ఛంధంగా అక్కడక్కడా రాజకీయ పార్టీ నాయకులు, బ్యాంకులు, పార్టీ కార్యాలయాలు పాఠశాలలు, వ్యాపార సముదాయాలను కొంత సమయం బందు చేయించడం జరిగింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి టిడిపి,జనసేన, కమ్యూనిస్ట్ అనుబంధ పార్టీల నాయకులను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి సాయంత్రం విడుదల చేయడం జరిగింది. ప్రధానంగా శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో దేశవిదేశీ సాయిభక్తులు, సాధారణ పౌరులకు ఆటంకం కలగకుండా రాజకీయా పార్టీలవారు ఒకింత సహకరించడం విశేషం. జిల్లాలో 30 యాక్ట్ ఇంకా అమలు ఉన్నందున ఎవరు కూడా శాంతి భద్రతలకు విగాధం కలిగించకూడదని లేనిపక్షంలో చర్యలు తప్పవని ఎస్‌పి హెచ్చరించారు. ఏదిఏమైనా శ్రీసత్యసాయి జిల్లాలో టిడిపి అనుబంధ పార్టీలు ఇచ్చిన బంద్ పిలుపు పోలీసుల ప్రత్యేక చర్యలతో శాంతియుతంగా జరిగినట్లు ప్రజలు తెలియజేస్తున్నారు.



కొత్తచెరువులోని 30 యాక్ట్ అమలుపై పోలీసు అధికారులకు ఆదేశాలు ఇస్తున్న ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

